

## ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ బోధన

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉత్తమ బోధన సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి అన్నారు. 2026 ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు గాను శనివారం పురపాలక బాలికోన్నత పాఠశాల, ఇచ్ఛాపురం మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇచ్ఛాపురంలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నవ్యశ్రీ మాట్లాడుతూ గతంతో పోలిస్తే తమ కళాశాలలో మెరుగైన విద్య అందుతుందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన కారణంగా జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నట్లు చెప్పారు. కేవలం బాలికలకు మాత్రమే తమ కళాశాలలో ప్రవేశాలుంటాయని ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులతో పాటు వృత్తి విద్య కోర్సు ఎంపీహెచ్‌డబ్ల్యు ఉందన్నారు. అధ్యాపకులు ఎన్.బాపూజీ, ఆర్.యుగంధర్ చౌదరి, బి.కరుణాకరరావు, ఎస్.రజనీకుమారి, వై.జనార్ధనరావు పాల్గొన్నారు.

## తారు రోడ్డు పనులు ప్రారంభం



కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

కంచిలి మండలం మకరాపురం గ్రామపంచాయతీ కొరికానపుట్టుగ నుండి జన్నిపుట్టుగ గ్రామం మెయిన్ రోడ్ వరకు తారు రోడ్ పనులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు ప్రారంభించారు. తెలుగుదేశం నాయకులు తమరాల శోభన్‌బాబు, బంగారు కూరయ్య, జగదీష్ పట్నాయక్, అశోక్, జ్ఞానారావు, పిలక చిన్నబాబు, బొడ్డ హరిబాబు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.



## రేషన్ డిపో డీలర్‌పై చర్యలు తీసుకోండి

కంచిలి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ బోనమాలి రేషన్ డీలర్ డిపోను ప్రభుత్వం ఆదేశించిన సమయానికి తెరవకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని డీలర్‌పై చర్యలు తీసుకోవాలని భోగబేని సర్పంచ్ గణప సింహాచలం, గ్రామస్తులు వినతిపత్రంను తహసిల్దార్ ఎన్.రమేష్‌కు అంద జేశారు. ఈ డీలర్ రేషన్ డిపోను సమయానుసారంగా తీయకుండా రేషన్ కార్డుదారులకు ఇబ్బందులకు గురి చేస్తుందని సరుకులు సరైన సమయంలో అందగా నిరుపేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రేషన్ డిపో డీలర్‌పై చర్యలు తీసుకోవాలని అలాగే ఫిర్యాదును ఉన్నతాధికారులకు కూడా పంపుతున్నట్లు తెలిపారు.

## సహలాలపుట్టుగ మాజీ సర్పంచ్ ఊర్మిళ మృతి



కవిటి, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

మండలం సహలాలపుట్టుగ పంచాయతీ మాజీ సర్పంచ్ గొనియా ఊర్మిళ ప్రధాన్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఊర్మిళ ప్రధాన్ గతంలో ఐదు సంవత్సరాలు పాటు సర్పంచ్‌గా పని చేశారు. ఈమె భర్త కూడా గతంలో సహలాలపుట్టుగ పంచాయతీ సర్పంచ్‌గా ఉండడంతో పాటు ప్రస్తుతం దునియా ఊర్మిళ ప్రధాని కోడలు లక్ష్మి ప్రధాని కూడా ప్రస్తుత సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారు. ఊర్మిళ ప్రధాని మృతి పట్ల పంచాయతీ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈమె మృతి తీరని లోటు అన్నారు. ఈమె మృతి పట్ల వైసీపీ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు భగవాన్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బాలల హక్కులపై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాలి



### శాసన సభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

బాలల హక్కులపై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం ఆమదాలవలస లోని ఆయన కార్యాలయంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కమిటీ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తమ్మినేని సీతారాం చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం తమ్మినేని సీతారాం మాట్లాడుతూ బాలల సంరక్షణ దేశానికి కీలకమన్న విషయాలను యావత్ సమాజంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఏ కోణంలో పరిశీలించినా పిల్లల హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అలాగే వావి వరుసలు మర్చిపోయి స్వంత కుటుంబ సభ్యులే లైంగిక వేధింపులు, దాడులు జరుపుతుండడం సభ్యసమాజం తలదించుకునేలా చేస్తోందని అన్నారు. పెద్దలకు ఎటువంటి హక్కులు కల్పించబడ్డాయో పిల్లలకు అవే మాదిరి సమాంతర హక్కులున్నాయన్నారు. ఇవి పూర్తిగా అమలు జరగాలంటే కేంద్ర, రాష్ట్రాల చట్టసభల్లో పూర్తి సమయం కేటాయించేందుకు చర్యలు ముమ్మరం చేయాలని కోరారు. అలాగే చట్టబద్ధ కేంద్ర, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్లపై రాజకీయ నీడలు,ఒత్తిడులు లేనప్పుడే వారి సంపూర్ణ హక్కులు కాపాడవచ్చని అన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రూపొందించిన వార్షిక క్యాలెండర్ వినూత్నంగా ఉందని అన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు గొండు ధనలక్ష్మి మాట్లాడుతూ తమ ఫోరం పిల్లల హక్కుల పరిరక్షణలో భాగంగా ముందస్తు అనుమతుల్లో ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలకు దరఖాస్తులు చేశామన్నారు.అలాగే ఫోరం సేవలను త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తం చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ పిల్లలు వారి మనసుల్లో దాగి ఉన్న అనేక సమస్యలను ఎవరికీ చెప్పుకోలేం న్నారు. అటువంటి వారిని దగ్గరయ్యేందుకు ప్రణాళికా చట్టబద్ధ అడుగులుతో ముందడుగు వేస్తామని, పిల్లలకు ఉపయుక్తంగా ఉండే ఈ వార్షిక క్యాలెండర్‌ను వివిధ జిల్లాల్లో ఆవిష్కరణకు చేసి విద్యార్థులకు చేరువ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తొగరాం గ్రామ పంచాయతీ సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ, వైఎస్సార్ సీపీ యువ నేత తమ్మినేని చిరంజీవి నాగ్,చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం శ్రీకాకుళం ప్రతినిధులు కొత్తకోట శ్రీనివాస్, మొదలవలస వాసుదేవ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టువదలని విక్రమార్కుడు రామారావు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త


ఏపీపీఎస్సీ ఫలితాలలో ఎక్సైజ్ ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన సంతబొమ్మాళి మండలం, శివరాం పురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టు రామారావు మాస్టర్ పట్టు వదలని విక్రమార్కుడని ఏపీసీపీసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్ అన్నారు. శనివారం రామారావును దుశ్శాలువతో సన్మానించి భగవద్గీత పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాస్టర్ మాట్లాడుతూ రామారావు తన పట్టుదలతో కృషితో ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించి అందరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. విద్యారంగంలో ఉంటేనే ఉంటూనే పట్టు వదలకుండా శ్రమించి ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. తన ఎదుగుదలకు సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు సన్మానించిన ఏపీసీపీసే రాష్ట్ర ఉపాధ్యక్షులకు రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 2.24 కోట్లతో ఏడు పంచాయతీ భవనాల నిర్మాణం : పిఆర్ ఎఈ కళ్యాణదుర్గ

వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

మండలంలో 2 కోట్ల 24 లక్షల రూపాయలతో ఏడు పంచాయతీ భవనాల నిర్మాణం జరుగుతున్నా యని పంచాయతీ రాజ్ ఎఈ డి.కళ్యాణదుర్గ తెలిపారు శనివారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మూలలంక, కంబరవలస, ఎం.రాజపురం, కుంబిడి, ఇచ్ఛాపురం, యు. వెంకంపేట, కుమ్మరి గుంట, పెదగదబవలస గ్రామాలలో పంచాయతీ భవనాలు మంజూరయ్యావ న్నారు. ఈ నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 12 లక్షలు ఆర్ ఏఆర్‌వైపె ఎస్‌ఏ పథకం కింద 20 లక్షలు మొత్తం ఒక్కో భవనానికి 32 లక్షల రూపాయల వంతున నిధులు మంజూరయ్యామన్నారు. అయితే ఇంతవరకు కంబర వలస, ఎంరాజపురం, కుంబిడి ఇచ్ఛాపురం, పెదగదబవలస గ్రామాలలో నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. మిగిలిన చోట్ల ప్రారంభం కావాల్సి ఉందన్నారు. అలాగే మండలానికి 8 వెల్నెస్ సెంటర్లుకు భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యామన్నారు. ఇందులో పనస నందివాడ, తెట్టంగి, వీరఘట్టం 2, 3, 4 సచివాలయాలు చినగోర కాలనీ దశమంతపురం చిదిమి గ్రామాలు ఉన్నాయన్నారు. వీరఘట్టం నాలుగవ సచివాలయంలోని వెల్నెస్ సెంటర్‌కు 36 లక్షలు మంజూరు కాగా, మిగిలిన వాటికి ఒక్కొక్క దానికి 55 లక్షల రూపాయలు వంతున నిధులు మంజూరైనట్లు ఆమె తెలిపారు. వీటన్నిటికీ టెండర్లు పూర్తి కాగా వీరఘట్టం నాలుగో సచివాలయంలో వెల్నెస్ సెంటర్ భవన నిర్మాణం పనులు ప్రారంభమయ్యామన్నారు. మిగిలినవి ప్రారంభం కావలసి ఉందన్నారు. ఈ పనులన్నీ మార్చి 15 నాటికి పూర్తి కావాల్సి ఉందని కళ్యాణదుర్గ తెలిపారు.

## పెద్దలోగిడిలో రూ.11.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు



పాతపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్) చొరవతో మండలంలోని పెద్దలోగిడి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా సుమారు రూ.11.50 లక్షల ఉపాధి హామీ (ఎంజీఎన్ ఆర్ఈజీఎస్) నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సీనియర్ టీడీపీ నాయకులు ధర్మాన దశరథ పర్యవేక్షణలో ఈ నిర్మాణపు పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చిరకాలంగా ఉన్న మురుగునీటి సమస్యను పరిష్కరించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యే గోవిందరావు ఆదేశాల మేరకు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల్లో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఇప్పుడు పరిష్కారం అవుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గోవిందరావుకు, దశరథకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌లో జీఎంఆర్ఐటి విద్యార్థులకు ప్రథమ బహుమతి



రాజాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

విజయవాడలో నిర్వహించిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ గ్రాండ్ ఫైనల్స్‌లో జీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాజాం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారని ఎంఎంఆర్ఐటి ప్రిన్సిపాల్ డా. సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి. ప్రసాద్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఏపీఎస్‌సీహెచ్ఈ పది ప్రాబ్లెమ్ స్టేట్మెంట్లపై నిర్వహించిన ఈ పోటీలలో దేశం నలుమూలల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొనగా, ఒక్కొక్క ప్రాబ్లెమ్ స్టేట్మెంట్ నుంచి 12 టీంలను ఫైనల్ పోటీలకు ఎంపిక చేశారని, అందులో తమ విద్యార్థులు రూపొందించిన క్వాంటమ్ స్టేట్ విజులైజర్ అనే ప్రాజెక్ట్‌కు ప్రథమ బహుమతి లభించిందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా క్విబిట్స్, సూపర్‌పొజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి క్వాంటమ్ కంప్యూటింగ్ మౌలిక భావనలను సులభంగా, దృశ్యరూపంలో అర్థం చేసుకోవచ్చునని, తమ విద్యార్థుల ప్రాజెక్ట్ ద్వారా సామాన్యులు సైతం క్వాంటం టెక్నాలజీ అంశాన్ని అర్థం చేసుకోగలరని జ్యూరి సభ్యులు అభిప్రాయపడినట్లు అయన తెలిపారు. శుక్రవారం అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్‌సిహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి విజేతలకు జ్ఞాపికలను అందజేయగా, శనివారం జరిగే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.50,000 నగదు బహుమతి, పతకాలు తమ విద్యార్థులకు అందజేశారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు జ్యూరీ నుంచి విశేష ప్రశంసలు లభించడంతో తమ విద్యార్థులకు ఐబీఎం ద్వారా 6 నెలల ఇంటర్న్‌షిప్‌తో పాటు క్వాంటమ్ వ్యాలీ ఐబీఎం ప్లేస్‌మెంట్ అవకాశాలు కూడా దక్కాయని తెలిపారు. ఈ పోటీలో తమ విద్యార్థులు ఆర్.సాయి వివేక్, వి.దినేష్, కె.శివ శంకర్, ఎం.వెంకట కృష్ణ, అబ్దుల్ యూనస్, పి.రాజేశ్వరి పాల్గొన్నారని, ఈ ప్రాజెక్ట్‌కు సీఎస్ఈ అధ్యాపకుడు డి.గణేష్ మెంటార్‌గా వ్యవహరించారని తెలిపారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.జె.గిరీష్, సీఎస్ఈ విభాగాధిపతి డా. ఏ.వి.రమణ విద్యార్థులను అభినందించారు.

## ఎమ్మెల్యే రవికుమార్ స్క్రిప్ట్ చదవడం కాదు అంతరాత్మను ప్రశ్నించుకోండి

### వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్



ఆముదాలవలస, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)

తిరుమల లడ్డు ప్రసాదంపై కూటమి ప్రభుత్వం చేసిన నీచమైన రాజకీయాలు ఇప్పుడు సీబీఐ విచారణతో బట్టబయలయ్యాయని, ఈ పాపంలో భాగస్వాములైన వారు ప్రజలకు సమాధానం చెప్పలేక అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ మండిపడ్డారు. శనివారం వైయస్సార్ కార్యాలయంలో రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ అబద్ధాల పునాదులపై కూటమి రాజకీయం చేస్తోందని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు కేవలం రాజకీయ లబ్ధి కోసం కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రసాదంపై విషం చిమ్ముతున్నారని అన్నారు. లడ్డులో జంతువుల కొవ్వు, పంది మాంసం, చేప నూనె కలిశాయని వారు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని నేడు కేంద్ర సంస్థల దర్యాప్తులో తేలిపోయిందని అన్నారు. కూటమి నాయకులు తిరుమల లడ్డు విషయంలో చేసిన ఈ మహా పాతకాన్ని వారి స్వార్థపూరిత రాజకీయం కోసం ప్రజలకు అంటిస్తున్నారని, అందులో భాగంగానే మీరు వారిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని ఎమ్మెల్యే రవికుమార్‌పై మండిపడ్డారు. మీ అంతరాత్మకు తెలుసు మీరు చేస్తున్నది మహాపాపమని, ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను గమనించి, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి వైఎస్సార్ సీపీపై ఎదురుదాడి చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు తన పద్ధతి మార్చుకోవాలని, అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టడం మానేసి, తిరుమల ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు ప్రచారం చేసినందుకు భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. రాజకీయం కోసం దేవుడిని వాడుకోవడం మహాపాపమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస మున్సిపాలిటీ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి సత్యం, దకరవలస పంచాయతీ సర్పంచ్ సురవరపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## మన్యం కళావేదికపై 'కథా సమ్మేళనం', 'థింసా' నృత్య పోటీలు

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి

వీరఘట్టం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మన్యం కళావేదికపై ఈ నెలలో రెండు ప్రధాన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడించారు. గిరిజన సంస్కృతిని, కళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని అన్నారు. మన్యం సంస్కృతి, అభ్యుదయ భావాలు, నైతిక విలువలను ప్రతిబింబించేలా లఘు కథల పోటీ కథా సమ్మేళనం ఈ నెల 13వ తేదీన సాయంత్రం 4:00 గంటలకు మన్యం కళావేదికపై ఉంటుందన్నారు. ఆసక్తి గల రచయితలు తమ కథలను 2 పేజీలకు మించకుండా రాయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు తమ వివరాలను మరియు కథలను ఈ నెల 10వ తేదీలోపు నోడల్ ఆఫీసర్ రాజు ఫోన్/వాట్సాప్ నంబర్ : 99499 64997కు పంపాలని తెలిపారు. వచ్చిన కథలలో ఉత్తమమైన వాటిని సమ్మేళనానికి ఎంపిక చేస్తామని తెలిపారు. అలాగే ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి థింసా నృత్య పోటీలు మన్యం కళావేదికపై జరగనున్నాయని అన్నారు. ఈ పోటీలు కేవలం గ్రామ స్థాయి బృందాలకు మాత్రమే నిర్వహించబడతాయని అన్నారు. కావున ప్రతీ గ్రామం నుంచి థింసా బృందాలు తమ వివరాలను నోడల్ ఆఫీసర్ రాజు ఫోన్/వాట్సాప్ నంబర్ : 99499 64997కు పంపి నమోదు చేసుకోవడంతో పాటు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఈ పోటీల్లో పాఠశాల బృందాలకు, విద్యార్థులకు అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున ఈ రెండు పోటీల్లో ఆసక్తి గల గిరిజన కళాకారులు, రచయితలు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## 50 సెంట్లు చెరుకు పంట అగ్నికి ఆహుతి



సంతకవిటి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

మండలంలో గరికపాడు గ్రామంలో వావిలపల్లి రమణ చెరుకు పంట మూడు ఎకరాలలో వేశారు. అందులో 50 సెంట్లు చెరుకు అగ్నికి ఆహుతి అయింది. అదే గ్రామానికి చెందిన సింహాచలం అనే రైతు తన చెరుకు పంటను కోసి వేశారు. చెరుకు తొక్కుకి అగ్గిపెట్టడంతో గాలికి పక్కనున్న రైతు రమణ చెరుకు పైకి అగ్గి కొనసాకడంతో రమణ చెరుకు కాలిపోవడం జరిగింది. చెరుకు కాలిపోవడంతో రైతు లబోదిబోమంటూ ఏడుస్తున్నాడు. సుమారు 50,000 నష్టం జరిగి ఉంటుందని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు.



## రైతులకు సంపూర్ణ భద్రత

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు ద్వారా రైతులకు సంపూర్ణ భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ టీడీపీ కార్యకర్త నక్క కృష్ణ అన్నారు. శనివారం దంత గ్రామ సచివాలయం ఆవరణలో పలువురు రైతులకు డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. గత ప్రభుత్వంలో తప్పుగా వచ్చిన పాస్ పుస్తకాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎలాంటి తప్పిదాలు లేకుండా పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వీఆర్వో షణ్ముఖరావు, కార్యకర్తలు శిమ్మ వెంకటరావు తదితరులు ఉన్నారు.

## చెరువులు, కుంటలు నింపుకోండి...వృథా చేయవద్దు



### జిల్లా అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని వంశధార ప్రాజెక్టు నీటిని వినియోగించుకోవాలని, ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, వంశధార ప్రాజెక్టు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టు నీటిని విడిచి పెట్టాక చెరువులు, కుంటలు నింపుకుని కేవలం తాగునీటికే వాడుకోవాలని రైతాంగానికి స్పష్టం చేశారు. ఈ విషయమై క్షేత్ర స్థాయిలో రైతాంగానికి అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత విషయమై సానుకూలంగా ఆలోచించాలని ప్రజలను కోరారు. ప్రాజెక్టు నుంచి విడిచిపెట్టిన నీటితో చెరువులు, కుంటలు నింపుకోవాలని తద్వారా రానున్న వేసవి ఎద్దడి నివారించుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటలు నిండడంతో తాగునీటి అవసరాలు తీర్చుకునే నిమిత్తం మూగ జీవాలకు సైతం ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటిని వెంటనే విడిచిపెట్టాలని చెప్పారు. తద్వారా రానున్న కాలంలో నీటి ఎద్దడి నివారణ సాధ్యం కానుందని, అలానే నీటి వనరుల లభ్యత తక్కువగా ఉండడంతో ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం తాగునీటి అవసరాలకే ప్రాజెక్టు నీటిని వాడుకోవాలని, వ్యవసాయ అవసరాలకు వాడుకోవద్దని స్పష్టం చేశారు.


## మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు



రాజాం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

డా.బి.ఆర్.అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా రాజాం బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజన సమాజ్ పార్టీ రాజాం నియోజకవర్గం ఇంచార్జ్ బొచ్చ బుద్ధుడు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు సిద్ధాంతాలకు, ఎంతగానో కష్టపడి కృషి చేసిన త్యాగమూర్తిగా గుర్తింపు తెచ్చుకున్న వీర వనిత అని కొనియాడారు. అంబేద్కర్ లండన్‌లో చదువు నిమిత్తం ఆర్థికంగా ఇబ్బం దుల కారణంగా పిడకలు అమ్మి ఆ సొమ్మును అంబేద్కర్ చదువుకు సమకూర్చిన మహా త్యాగిగా కొని యాడారు. ఆమె త్యాగాలను, స్ఫూర్తిని నింపే విధంగా ప్రతి భారత స్త్రీ ఆమె అడుగుజాడల్లో నడవా లని సూచించారు. బామ్సెఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పేకేటి రామారావు, విశ్రాంతి ఎమ్మార్వో డి.రామ ప్పడు, విశ్రాంతి ఏఏఓ జి.తవిటయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు వి.పాపారావు, ఉపాధ్యాయులు ఎద్దు మురళి, జర్నలిస్టు కే.అన్నారావు, అంబేద్కర్ వాది, యన్.తిరుపతిరావు, అంబేద్కర్‌వాదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## శ్రీ సీతారామాలయ అభివృద్ధికి శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.15 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే



పాతపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలోని రౌతులక్ష్మీపురం గ్రామంలో శ్రీ సీతారామాలయం అభివృద్ధికి శ్రీవాణి ట్రస్టు ద్వారా 15 లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రకటన ద్వారా తెలియజేశారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు గతంలో ఎమ్మెల్యే గోవిందరావును కలిసి ఆలయ అభివృద్ధి కొరకు వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు వెంటనే స్పందించి టీటీడీ దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 15 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారు. ఈ నిధులతో భజన మండప నిర్మాణం చేపట్టనుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న గోవిందరావు నాయకత్వం ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.

## శ్రీశ్రీశ్రీఎండల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు

### ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాల బ్రోచర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, రవాణా, భద్రత వంటి అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాల సమయంలో క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు చేయడంతో పాటు శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. మహా శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, పోలీస్, రెవెన్యూ సహా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు



కొత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

కొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో విషాదంలో ఉన్న కుటుంబాలను లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు శనివారం పరామర్శించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల పరిధిలోని నేరడి పంచాయతీలోని జోగిపాడు గ్రామంలో కాగితాపల్లి నంబెళ్ళ తల్లి ఇటీవల మరణించగా, వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే కంటి ఆపరేషన్ చేయించుకున్న రాయల సూర్యనారాయణను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన లుకలాపు నీలయ్య భార్య ముత్యాలమ్మ ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. అలాగే మెట్టూరుకి చెందిన కిల్లి కుమారస్వామి తండ్రి అనారోగ్యంతో మరణించిన భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన పప్పు అమ్మాయమ్మ మృతి పట్ల కూడా విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కొత్తూరు మండల కేంద్రానికి చెందిన తాటికొండ భగవాన్ తండ్రి ప్రసాద్, బ్రెయిన్ ట్యూమర్‌తో మరణించిన విషయం తెలుసుకున్న ప్రసాదరావు, వెంటనే వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోయిలాపు సంజీవరావు, బోర శ్రీరాములు, గేదెల భాస్కరరావు, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, బుడ్డ ఆదినారాయణ, మడపాన రామరాజు మరియు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు మహర్దస

### మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో టెక్కలి నియోజకవర్గంలో 25రహదారులకు నిధులు మంజూరు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలలోని గ్రామీణ మహర్దశ వచ్చింది. ముఖ్యంగా పల్లె దారులకు పండుగొచ్చిందని చెప్పాలి. నియోజక వర్గంలోని నాలుగు మండలాలలో సుమారు రూ 22కోట్లుతో 25గ్రామీణ రహదారులు అభివృద్ధికి మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో నిధులు మంజూరయ్యాయి. గ్రామాలు అభివృద్ధికి రహదారులు అభివృద్ధి ధ్యేయంతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముందు చూపుతో ప్రతి పల్లె రహదారికి నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల విషయమై జరిగిన ఆందోళనలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారులు ఛిద్రమై ప్రమాదాలకు నిలయంగా మారాయి. కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు అందుకున్నాక రహదారులపై దృష్టి పెట్టింది. నియోజక వర్గంలో నాలుగు మండలాల గ్రామాల పరిధిలో అనుసంధాన రహదారులకు ప్రభుత్వం 22 కోట్ల రూపాయలు మంజూరు చేయడం శుభపరిణామం. మొత్తం 25 బీటీ రహదారులు నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫలితంగా పల్లెల రహదారుల పునర్నిర్మాణంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. పల్లెల ముఖచిత్రం మార్పు, ప్రగతి అన్నవి సాధ్యమై సానుకూల ఫలితాలు కనపడనున్నాయి. ఇందుకు తగ్గ రీతిలో యంత్రాంగాన్ని సమన్వయ పరుస్తూ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకుంటున్న చొరవ కారణంగా టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇకపై మరింత జోరందుకుని, ఇక్కడి గ్రామీణ రహదారులకు మహర్దశ వచ్చింది.

## అనారోగ్యంతో ఉన్న టీడీపీ కార్యకర్తను పరామర్శించిన కలమట

కొత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త :



పార్టీ కార్యకర్తలే తమ కుటుంబ సభ్యులని, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలమట వెంకటరమణమూర్తి అన్నారు. మండలంలోని సిరుసువాడ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రామచంద్ర పాత్రో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న కలమట, శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రామచంద్ర పాత్రో ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న కలమట, చికిత్సకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి వస్తారని రామచంద్ర పాత్రోకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తమ నాయకుడు స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల రామచంద్ర పాత్రో కుటుంబ సభ్యులు కలమట కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలమట వెంకటరమణ మూర్తి వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధిని కలిసిన నారాయణమూర్తి



పాతపట్నం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.శ్యామల విశాఖపట్నం వచ్చిన సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకులు బి.నారాయణ మూర్తి మర్యాదపూర్వకంగా ఆమెను కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడం కోసం పలు అంశాలను ప్రస్తావించినట్లు నారాయణమూర్తి ప్రకటన ద్వారా తెలిపారు.

